


బుధవారం 16, ఏప్రిల్ 2025 8 పేజీలు


# గిన్నీస్ గడ్డమీద మన తెలుగు బుడ్డోడు

- ఏజెన్సీ బాలుడికి కీ బోర్డ్‌పైలో గిన్నీస్‌లో పేరు నమోదు
- సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు..
- గిన్నీస్ రికార్డు అందుకున్న మోక్షిత్ రిషి నిహార్



బూర్గంపాడు .సూర్య (మేజర్ న్యూస్ ) - సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు వారి కుటుంబ నేపథ్యం పేదరికం ఆయనప్పటికీ విజయాలకు ఏవి అడ్డు కాదని నిరూపించిన మన తెలుగు బుల్లోడు. చదువుతోపాటు కీబోర్డు ప్లే చేయటంలో తనకు తానే సాటిని నిరూపించుకున్నాడు మోక్షత్. కొన్ని కొన్ని సంఘటనలు అనుకోకుండా జరిగిపోతాయి. కొన్ని కొన్ని సంఘటనలు ఎన్నో ఏళ్ళు తపస్సు చేసినా అలానే మిగిలిపోయిన చరిత్రలు ఉన్నాయి. 2వ పేజీలో...

# రెవెన్యూ చట్టాలు వారికి చుట్టాలు..!





- ఎల్ఆర్ఎస్‌కు తప్పని కష్టాలు
- పాల్వంచ ప్రాంతంలో నాలుగు సర్వే నంబర్లకు గడ్డు కాలమే
- ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్న పాల్వంచ రెవెన్యూ అధికారులు
- అక్రమార్కులపై సిబిఐ, ఏసిబి దర్యాప్తు జరపాలి
- ఉద్యమాలకు సిద్ధం అంటున్న భద్రాద్రి జిల్లా తెలుగుదేశం పార్టీ

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ ) - పారిశ్రామిక కేంద్రంగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రాంతంలో రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వారికి నచ్చిన విధంగా సమయానికి సంబంధం లేకుండా ఊసరవెల్లి రంగులు మారుస్తున్నట్టు వారి నియమ, నిబంధనలను మార్చేస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఆరోపిస్తుంది. పాల్వంచలో గల సర్వే నెంబర్ 444, 727, 817, 999 లో ఎల్ఆర్ఎస్, టిఆర్ఎస్ అనుమతులు ఇవ్వడం కుదరదని 2023 లో పాల్వంచ రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ ప్రకటించిన తరువాత కూడా మూడు, నాలుగు వేల ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారని, ఇల్లు కూడా నిర్మించుకున్నారని, ఇప్పుడు ఇదే సర్వే నెంబర్ల ప్రాంతమైన కాంట్రాక్ట్స్ కాలనీ నుంచి 2వ పేజీలో...



## త్వరలోనే శైలో బంకర్ సమస్యకు పరిష్కారం : సీఎం రేవంత్ రెడ్డి

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ మట్టా దంపతులు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : మంగళవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్ దంపతులు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని సైలో బంకర్ సమస్యల గురించి, డి ఎం ఎఫ్ టి నిధులు గురించి వారికి వివరించినారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతాను అని వారు తెలిపారు.

## రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్: రాంబాబు





మధిర, సూర్య మేజర్ న్యూస్: రేషన్ షాపుల్లో పంపిణీ సరైన విధంగా జరుగుతుందో లేదో, ప్రజలకు సరఫరా చేస్తున్నా లేదా అనే విషయాలు తెలుసుకోవడానికి మధిరలో మంగళవారం తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు రేషన్ షాప్ నెంబర్ 07 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపు ప్రతిరోజు తెరచుకుని ఉండాలని సూచించారు. లబ్ధిదార్లకు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్దేశించారు. 2వ పేజీలో...




## కాంగ్రెస్ ప్రభుత్వంపై రగిలిపోతున్న ప్రజలు

- కెసిఆర్ ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- త్వరలో జిల్లా కేంద్రంలో లక్ష మందితో కెసిఆర్ సభ
- టిఆర్ఎస్ కార్యకర్తలను వేధించే వారి పేర్లను పింక్ డైరీలో రాస్తున్నాం
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రేగా కాంతారావు, బానోతు హరిప్రియ నాయక్, దిండిగల రాజేందర్

ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)- రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు రగిలిపోతున్నారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈనెల 27న వరంగల్ పార్టీ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే గులాబీ దండును చూసి కాంగ్రెస్ వాళ్ల గుండెల్లో రైళ్లు పడగెడుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చలేక ముఖ్యమంత్రితో సహా ఇతర మంత్రులు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులను వాడుకుంటూ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. 2లో

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్లు విడుదల



రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

6లో

## విద్యుత్ ఘాతకానికి గురైన రైతు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : విద్యుత్ షాకు గురైన రైతు అస్వస్థత గురైన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన రామిశెట్టి రాజారావు అనే రైతు తన పొలంలో వరి కోత యంత్రం ద్వారా వరి కోస్తున్న సమయంలో 2లో

# గిన్నీస్ గడ్డమీద మన తెలుగు బుడ్డోడు

మొదటి పేజీ తరువాయి

గిన్నీస్ బుక్‌లో పేరు అంటే అది ఊహకు అందని విషయమని ప్రయత్నాలు కూడా చేయరు కానీ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మన ఏజెన్సీ చిన్నోడు పేరు నమోదు చేసుకోవడం పలువుర్ని ఆశ్చర్యాన్ని పురిగొల్పుతుంది.పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు అని నిరూపించాడు మన తెలుగు బుడ్డోడు. పూర్తి వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లా లోని కుక్కునూరు మండలం పెదరావిగూడెం పంచాయితీలోని వెంకటాపురం గ్రామంలో శెట్టి గోపి, మేరీ గ్రేస్ దంపతుల చిన్న కుమారుడు మోక్షిత్ రిషి నిహార్ సంగీతంలో వరల్డ్ రికార్డ్ తో పాటు గిన్నిస్ బుక్ లో పేరు నమోద చేసుకోవడం జరిగింది.గత 6 నెలల వ్యవధికాలంలో అగస్టీన్ దండంగి సారథ్యంలో సంగీతం (కీ బోర్డ్ )లో మెలకువలు నేర్చుకొని వరల్డ్ గిన్నీస్ బుక్ ఆఫ్ అసోసియేషన్ వారిని సంప్రదించి వారిదగ్గర సమ్మతి పత్రం వొచ్చే అంతవరకు ఓపికతో ఉండి ఒకేసారి ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు లిఖించుకోవడం జరిగింది.ఇటువంటి అసాధ్యమైనవి సాధ్యం చేసి పలువురి ప్రశంశలు పొందుతున్న చిన్నారి బాలుడు ప్రస్తుతం భద్రచలం సెయింట్ లూథరన్ పొల్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం.

# రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్: రాంబాబు

మొదటి పేజీ తరువాయి



రేషన్ షాపుల తనిఖీలు చాలా ముఖ్యం అని ఎందుకంటే అవి ప్రజలకు అవసరమైన రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తాయి అని ఈ తనిఖీలు ద్వారా, రేషన్ షాపులు అవకతవకలకు పాల్పడకుండా చూసుకోవచ్చు మరియు ప్రజలకు సరైన సేవలందిస్తున్నారో లేదో నిర్ధారించవచ్చు అని అన్నారు ఈ తనిఖీలు ప్రజలందరికీ అవసరమైన రేషన్ బియ్యం అందేలా చూస్తాయి మరియు అవకతవకలకు పాల్పడకుండా చూస్తాయి అని అన్నారు. ఈ తనిఖీల లో తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి గురైన రైతు

మొదటి పేజీ తరువాయి

ధాన్యాన్ని సరి చూసుకునే క్రమంలో వరికోత యంత్రం పైకెక్కవడంతో 11 కెవి కరెంటు తీగలకు తలకి తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్ లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# పేటలో ముందస్తు బడిబాట కార్యక్రమం

## బడిబాట కరపత్రాల ఆవిష్కరణ



అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యానంవత్సరం విద్యార్థులు చేరడానికి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత ఆధ్వర్యంలో పాఠశాల పరిసర గ్రామాలలో ఉన్న ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను కలిసి కరపత్రాలను అందించి ఉపాధ్యాయులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలలో గల సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయం, ప్రతి తరగతిలో విద్యార్థులకు బల్లలు, ఫ్యాన్స్, శుద్ధిచేసిన తాగునీరు, ట్రిబుల్ ఐటీలో ప్రవేశానికి 10వ తరగతి విద్యార్థులకు తర్ఫీదు, నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్స్ కొరకు 8వ తరగతి విద్యార్థులకు శిక్షణ, ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఉంటాయని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా కరపత్రాలు ముద్రించి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రణాళికలు చేబడుతున్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, నర్సింహారావు, కట్టా శ్రీను, లక్ష్మయ్య తదితర ఉపాధ్యాయులు, నారంవారిగూడెం ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఆశిక్ అలాం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ చట్టాలు వారికి చుట్టాలు..!

మొదటి పేజీ తరువాయి

కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వరకు ఎల్ఆర్ఎస్, టిఆర్ఎస్ కట్టించుకోవడానికి రెవెన్యూ అధికారులు సుముఖత చూపడం లేదని వారు ఆరోపించారు. ఈ విషయం పై రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ స్పందించాలని అన్నారు. ఈ సర్వే నెంబర్‌లలో ఎందుకు ఎల్ఆర్ఎస్ కట్టించుకోవడం లేదో ఈ ప్రాంత ప్రజల నుంచి రెవెన్యూ అధికారులు ఏమి ఆశిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. పాల్వంచ తహసీల్దార్ ప్రజలకు ఉన్న సందేహాలపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా నిమ్మకు నీరేతినట్టు వ్యవహరించడం సరికాదని, వీటిపై తక్షణమే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా గతంలో అనుమతులిచ్చి, ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదో తెలపాలన్నారు .అనుమతులు ఇచ్చిన అధికారులపై, ఆర్ఐలపై అదేవిధంగా సర్వేయర్ల పై కూడా ఎంక్వయిరీ జరిపించాలని, అసైన్డ్ ల్యాండ్ కి అనుమతి ఎందుకు ఇచ్చారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కట్టించుకోవద్దని రాజ్యాంగంలో లేదని దీనిని కల్పవృక్షంలా దండుకోవడానికి అధికారులు సిద్ధం అయ్యారని ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ఆర్ఎస్ కట్టించుకోమని చెప్పడం లేదని మునిసిపల్ పరిధిలోనే పర్మిషన్లు ఇవ్వాలని కోరారు . గత అనుమతులు కూడా ఎల్ఆర్ఎస్ కు పెద్ద మొత్తాన్ని రెవెన్యూ అధికారులు రెవెన్యూ సర్వేయర్లు, డిమాండ్ చేసారని ప్రస్తుతం కూడా చేస్తున్నారని పాల్వంచ ప్రాంత ప్రజలు గుసగుసలాడుతున్నారన్నారు. దీని పై సిబిఐ అధికారులు, ఏసీబీ అధికారులు దృష్టి పెట్టాలని, సమగ్ర విచారణను జరపాలన్నారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏసీబీ దాడులలో అవినీతి తిమింగలాలు దొరుకుతున్నప్పటికీ రెవెన్యూ సిబ్బంది లంచాలు తీసుకోవడం మానడం లేదని, పాల్వంచ రెవెన్యూ అధికారులపై నిఘా పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి వర్గాలను అణగాతొక్కడం కోసం రకరకాల సర్వేల పేర్లతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పేద ప్రజలకు టిడిపి ఎప్పుడు అండగానే ఉంటుందన్నారు . పేద, మధ్యతరగతి ప్రజలు కొంత డబ్బులు కూడగట్టుకుని పట్టా భూములు కొనుక్కొని ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ కట్టుకుందాం అనుకుంటే రెవెన్యూ అధికారులు అనేక సర్వేల పేర్లతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు . అధికారులు ఇలా చేస్తూ పోతే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని, ఉద్యమాల గడ్డ పాల్వంచ అడ్డా అని అది దృష్టిలో ఉంచుకోవాలని లేదా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయటం తథ్యమని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రగిలిపోతున్న ప్రజలు

మొదటి పేజీ తరువాయి



తప్ప కొత్తగా మంజూరు చేసినవి ఏమీ లేవని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసు అధికారుల వేధింపులు ఎక్కువ అయ్యాయని, కాంగ్రెస్ నాయకులకు గులాం గిరి చేస్తున్న పోలీసు అధికారుల పేర్లను, గులాబీ డైరీలో నోట్ చేయడం జరుగుతుందని, టిఆర్ఎస్ గెలిచిన మరుక్షణంలోనే ఆయా అధికారులను శంకరగిరి మాన్యాలకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి మిగిలింది కర్ణాటక, తెలంగాణ రాష్ట్రమే అని రానున్న ఎన్నికల్లో ఈ రెండు రాష్ట్రాల ప్రజలు కాంగ్రెస్కు బుద్ది చెబుతారని ఆయన జోతిష్యం చెప్పారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు కేసిఆర్, కేటీఆర్ అండ దండలుగా ఉంటారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ కు పట్టం కట్టడం ఖాయమని అన్నారు. ఇది ఎండాకాలం కాబట్టి 27న జరిగే వరంగల్ సభకు హాజరయ్యే కార్యకర్తలు పలు జాగ్రత్తలుపాటించి సభ ముగిసిన వెంటనే క్షేమంగా ఇంటికి చేరాలని అన్నారు. నియోజకవర్గం లోని కార్యకర్తలు ఉదయాన్నే తమ తమ ఇండ్లకు తోరణాలు కట్టి, చౌరస్తాల్లో 8 గంటల లోపు పార్టీ జెండా ఎగురవేయాలని, అనంతరం ఏర్పాటుచేసిన వాహనాల్లో బయలుదేరాలని సూచించారు. అదేవిధంగా తాము ప్రయాణించే వాహనంలో మంచినీళ్లు తెచ్చుకోవాలని, భోజన సౌకర్యాలు తామే కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బిందు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీ బానోత్ హరి సింగ్ నాయక్ ,డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ నాయక్, ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి, బయ్యారం, గార్ల మండలాల అధ్యక్షులు శీలం రమేష్, బొమ్మెర ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, తాతా గణేష్, పానుగంటి రాధాకృష్ణ, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, జాఫర్ హుస్సేన్, పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధూప దీప నివేదన ఆత్మీయ అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ విచ్చేసి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి పంచాంగ ఆవిష్కరణ చేయించి ఐడి కార్డ్స్ ని ఆవిష్కరణ చేసి అలాగే నూతన కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావరుజుల ప్రసాద్ శర్మ రాష్ట్ర అధికార ప్రతినిధి మరెన్గంటి భార్గవాచార్యులు మాట్లాడుతూ నూతన కార్యవర్గమును నూతనముగా అధ్యక్ష పదవి స్వీకరించినటువంటి పురాణం కిరణ్ కుమార్ శర్మను ప్రత్యేకంగా అభినందించారు.

# అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు

## రూ. 20 లక్షలు ప్రకటించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లెందులపాడు హిందూ స్మశాన వాటిక అలుగు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 20 లక్షలు తన ఎంపీ కోట నిధుల నుండి కేటాయిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రకటించారు. మంగళవారం ఇల్లందులోని అయిత ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఎంపీ వద్దిరాజుకు వినతి పత్రం అందజేశారు.స్పందించిన మద్దిరాజు తన ఎంపీ నిధుల నుండి బ్రిడ్జి నిర్మాణానికి రూ 20 లక్షలు కేటాయిస్తున్నట్లు సభలో ప్రకటించారు. ఇల్లెందులపాడు చెరువు అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల పట్టణంలోని 2వ వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి వద్దిరాజు రవిచంద్ర కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లందులో పనిచేయని పోస్ట్ ఆఫీస్ జనరేటర్, అవస్థలు పడుతున్న పెన్షనర్లు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పాత బస్టాండ్ లోని ప్రధాన పోస్ట్ ఆఫీసు లో దశాబ్ద కాలంగా పనిచేయని జనరేటర్ ను మరమ్మత్తులు చేయకపోవడంతో, కరెంట్ లేని సమయంలో ఆన్ లైన్ పనిచేయని కారణంగా పెన్షనర్లు, ఖాతాదారులు పలు అవస్థ పడుతున్న పరిస్థితి ఇల్లందు పట్టణంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ లో నెలకొంది. జనరేటర్ పనిచేయకపోతే పోస్టుమాస్టర్ అధికారులు ఈ ఈ విషయాన్ని పై అధికారులతో మాట్లాడి జనరేటర్ ను బాగు చేసి ఉంటే గంటల కొద్దీ ఖాతాదారులు పెన్షనర్లు ఎండలో నిలబడి ఉక్కపోతకు ఇబ్బందులకు గురవయ్యే వారు కాదని పెన్షనర్లు ఖాతాదారులు ఆవేదన చెందుతున్నారు.ఇల్లందులో నేడు ఉదయం 9గంటల నుండి12.30 వరకు కరెంటు లేని కారణంగా ఇల్లందు పాత బస్టాండ్ వద్ద గల పోస్ట్ ఆఫీసు లో అనేక మంది పోస్టల్ బ్యాంకు ఖాతాదారులు, పెన్షనర్లు ఉదయం 9గంటలనుండి 12.30 వరకు తీవ్ర ఎండ వేడి ఉక్క పోతకు వృద్ధులు,మహిళలు, అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, ఎలెక్ట్రిసిటీ అధికారులతొ పోస్ట్ మాస్టర్ తో మాట్లాడి న తర్వాత కరెంటు 12.30 కి వచ్చింది. ఒంటి గంటకు పోస్టల్ బ్యాంక్ మూత పడు తుంది. ఆయనప్పటికీ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది కస్టమర్లపై సానుభూతితో ఖాతాదారులకు సేవలందించారు. ఖాతాదారులు ఎక్కువ మంది ఉండడం తో సిబ్బంది టైం దాటక కూడా పని చేసి సహకరించారు. పెన్షనర్ల, ఖాతాదారుల సిబ్బంది ఇబ్బందులు తొలగాలంటే దశాబ్ద కాలంగా పనిచేయని జనరేటర్ ను వెంటనే మరమ్మతు లు చేయించాలని అధికారులను సీఐటియు గా వారు డిమాండ్ చేశారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం కృష్ణయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసుడికి మంగళవారం నాడు జియం కార్యాలయం లో ఏరియా జియం వి.క్రిష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థనాలకు ఎదగాలన్నారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. రామగుండం–1 ఏరియా భూగర్భ గని లో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు.కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు మరియు యాదగిరి, గుర్తింపు సంఘం నుండి యన్. లచ్చిరాం, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈనెల 27న వరంగల్‌లో గులాబీ పండగకు కదలిరండి





భాజా భజంత్రీలతో కార్యకర్తల ఇండ్లకు వెళ్లి బొట్టు పెట్టి పిలుపు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలక తుర్తీలో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభకు తరలిరావాలంటూ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, తెలంగాణ ఉద్యమకారుడు దిండిగల రాజేందర్ లు మేళ తాళాలు, పసుపు, కుంకుమ పూలు, గంధం తో ఇల్లందు పట్టణంలోని పలు పార్టీ కార్యకర్తల ఇండ్లకు వెళ్లి వినూత్న రీతిలో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వాటి క్రియాశీలక సభ్యులైన బజారు సత్యనారాయణ, ఎంఎ రవుఫ్, చాగర్ల సరళ, సామల రవితేజ తదితర కార్యకర్తల ఇండ్లకు వెళ్లి బొట్టు పెట్టి కుటుంబ సభ్యులందరినీ వరంగల్ లో జరిగే పార్టీ రజితోత్సవ సభకు హాజరుకావాలని కోరారు. ఒక ప్రాంతీయ పార్టీ 25 సంవత్సరాలుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమై పనిచేయడం చాలా అరుదని, తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ తర్వాత ఇంతటి ఘనత వి ఆర్ ఎస్ కే దక్కిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలను పట్టిపీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎస్ రంగనాథ్, ఇల్లందు ఏరియా ఎండి జాఫర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, కటకం పద్మావతి, కడగండ్ల పద్మ, చీమల సుజాత, తోట లలితా శారద, సిలివేరి అనిత, సంద బిందు, తార,పట్టణ నాయకులు జబ్బార్, కడకంచి వీరాస్వామి,నబి, పట్టణ మహిళ నాయకురాలు నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభలో హరి సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** మంగళవారం నాడు స్థానిక అయితా వారి ఫంక్షన్ హాల్ లో జరిగిన టిఆర్ఎస్ వరంగల్ రజితోత్సవ సన్నాహక సభ అనంతరం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బానోత్ హరి సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎస్ రంగనాథ్ బర్డే కేక్ ను తీసుకురాగా సభలో ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మహబూబాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ తదితరులు బర్తడే కేకను కట్ చేయించి హరి సింగ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరి సింగ్ నాయక్ హరిప్రియ దంపతులను పూలమాలతో సత్కరించారు.

## ఈనెల 17న పంచాయతీ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

### టిపిజిపిడబ్ల్యుయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నామని టియుసిఐ అనుబంధం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలలో ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయితీ వర్కర్స్ కు వేతనాలను పెంచి అమలు చేయాలని,మల్టీ పర్పస్ జీవో 51రద్దు చేసి,గ్రామ పంచాయితీ లో పనిచేసే ప్రతి కార్మికునికి పీఫ్,ఈఎస్ఐ,గ్రాట్యూటీ, రూ 10 లక్షల ఇన్సూరెన్స్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు.గ్రామపంచాయతీ కార్మికులందరినీ ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు నెల నెలా వేతనాలు వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు కోరారు.

## సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లా లో త్రాగు నీటికి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటి కి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ తో మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారుల సమన్వయతో మంగళవారం తుపాకుల గూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటి ని దిగువకు విడుదల చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

## పిహెచ్‌డి పట్టా అందుకున్న డాక్టర్ పడాల రాజశేఖర్



**ఇల్లందు టౌన్, సూర్య మేజర్ న్యూస్) –** ఇల్లెందు జెకే కాలనీలో నివసిస్తున్న సింగరేణి కార్మికుడు పీవీ కృష్ణారావు తనయుడు పడాల రాజశేఖర్ ఈనెల 8న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుచురాపల్లి తమిళనాడు నుండి పీహెచ్డీ పట్టా అందుకున్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో ఉన్నముర్రేడు పెద్దవాగు జలాశయాల (గోదావరి నదికి ఉపనదుల) పై ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ పద్ధతులను ఉపయోగించి చేసిన పరిశోధనల ఫలితంగా డాక్టర్ పడాల రాజశేఖర్ పిహెచ్డిని అందుకున్నారు. మట్టిలో మాణిక్యం గా పీహెచ్డీ అందుకొని నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు. సామాన్య కుటుంబంలో జన్మించిన పడాల రాజశేఖర్ పదవ తరగతి ఇల్లందులోని మార్గదర్శని పాఠశాలలోనూ, ఇంటర్ ది మెరిట్ జూనియర్ కాలేజీలోను, బిటెక్ హైదరాబాదులోని శ్రీదేవి కాలేజీలోనూ ఎంటెక్ హరియానలోని నీట్ కాలేజీలో చదువు పూర్తి చేసిన పడాల రాజశేఖర్ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వరంగల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా సంవత్సరానికి రూ 17 లక్షల ప్యాకేజ్తో పనిచేస్తా ఉన్నాడు. సామాన్య కుటుంబంలో పుట్టిన పడాల రాజశేఖర్, తను ఎంతో కష్టపడి భవిష్యత్తును ఆలోచించుకొని నిరంతరం చదువులో చేసిన శ్రమకు తగ్గ ఫలితం నేడు పొందటం తొ పలువురు స్నేహితులు బంధువులు హర్షం చేస్తున్నారు. అతి చిన్న వయసులోనే పిహెచ్డి పొందడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి. రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా నలుగురు వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నలుగురికి జరిమానా విధించారు.

# సిరులు పండించే కొర్రమీను..

**కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు**

**కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి**

**ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం**

**కొర్రమీను పెంపకంలో రాష్ట్రానికి జిల్లా ఆదర్శం కావాలి**

**కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**







**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే తక్కువ పడినా కూడా ఇబ్బందే ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ, వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు రూ 3 లక్షల 50వేలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు రూ 15 లు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు రూ 300 లకు అమ్మిన రూ 2లక్షల 70వేలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని, రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు. ఈ దాన అనేది ఆటోమెటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి, విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు, మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన, సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం, సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకం లో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్, జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకం లో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ మరియు ఆక్వా కనెట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు, ఏపిఎంలు సుమారు 400 మంది పాల్గొన్నారు.

# అవునా...?!

**అయితే సమగ్ర విచారణ జరిపించండి.**

**ఇంతకాలం ఏం చేస్తున్నారు??...**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**తూనికల కొలతలు, రెవెన్యూ అధికారులకు ఆదేశం...?**




**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** బియ్యం వ్యాపారులు, రైస్ మిల్లులో యజమానులు చేస్తున్న మాయాజాల చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించి నట్లు విశ్వసినీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా తూనికల కొలతల శాఖ అధికారులు తూనికల వ్యత్యాసాలపై ఇప్పటివరకు ఎందుకు దృష్టి సారించలేదంటూ సంబంధిత శాఖ అధికారులకు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం పట్టణంతోపాటు ఇతర ప్రాంతాల్లోని బియ్యం వ్యాపారులు ప్రతిరోజు సుమారు 2వేల క్వింటాళ్ల బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ముఖ్యంగా కొత్తగూడెం జిల్లాలోని రైస్ మిల్లర్ అభిమానులు కేంద్ర ప్రభుత్వం నిర్బంధాలను ప్రకారం కాకుండా తమకు అనుకూలంగా ఉండే విధంగా 25 కేజీల టిక్కీలను మాత్రమే తయారు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా సుజాతనగర్ ప్రాంతంలోని రెండు రైస్ మిల్లుల అభిమానులు తొలిత ఈ విధానానికి ఒడిగట్టారన్నారన్న విమర్శలు వెల్లు వెతుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి షాపు యజమానితోపాటు, రైస్ మిల్లు యాజమాన్లు కూడా 26 కేజీల టిక్కీలను ఏర్పాటు చేయాల్సి ఉందని, కాని అలా కాకుండా తమ సొంత లాభం కోసమే తూనికల కొలతల శాఖ అధికారి కనుసన్నలలో 25 కేజీల టిక్కీలను ఏర్పాటు చేస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే జిల్లా ఉన్నతాధికారులు మాత్రం కొత్తగూడెం ప్రాంతం నుంచి ప్రభుత్వానికి ప్రతిరోజు సుమారు రూ 44 లక్షల మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న సమాచారంతో సంబంధిత శాఖ అధికారులు బియ్యం వ్యాపారుల షాపులను తనిఖీలు చేసేందుకు సమాయత్తమవుతున్నారన్న సమాచారం కూడా వెల్లువెత్తుతోంది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తూనికల కొలతలు శాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది?. కాగా సూర్య దినపత్రికలో " రూ 44 లక్షల మేరకు ప్రభుత్వ ఆదాయాన్ని గండి" కొడుతున్నారన్న కథనం ప్రచురించడంతో దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై తోని కలిసాక అధికారులతో పాటు ఆదాయపన్ను శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సైతం ఉరుకులు పరుగులు పెడుతున్నట్టు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా వ్యాపారు ఇలాంటి తప్పుడు వ్యవహారాలకు పాల్పడుతున్నారని వ్యాపార వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల తిరువూరు ప్రాంతం నుంచి సరఫరా అవుతున్న బియ్యం టిక్కీలుమాత్రం 26 కేజీలు తూకంతప్పనిసరిగా ఉంటాయని వ్యాపారులు బహిరంగంగానే చెప్తున్నారు. 26 కేజీల బియ్యం బదులు 25 కేజీల బియ్యంటిక్కి లను విక్రయించడం ద్వారా వ్యాపారులకు వచ్చే లాభాల సంగతి ఎలా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందన్న అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. తూనికల కొలతల్లో తప్పుడు ఆహారాలు అనుసరిస్తున్న వ్యాపారస్తులు మాత్రం తేలు కుట్టిన దొంగల్లా ఎవరికి వారు గుర్తు చప్పుడు కాకుండా తమకేమీ తెలవదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు బియ్యం వ్యాపారంపై ఏం జరుగుతుందో తెలుసుకు నేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు పలువురు వ్యాపారుల ద్వారా తెలుస్తోంది.


# బొమ్మనపల్లిలో చలివేంద్రం ప్రారంభం



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని బొమ్మనపల్లిలో పిండిపోలు రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏ ఈ .బుజ్జి కన్నయ్య ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కొత్తగూడెం సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో బాగా రద్దీ ఉన్న ప్రదేశాలలో , చలివేంద్రం ఏర్పాటుచేసి ప్రజల దాహం తీర్చటం సంతోషకరమన్నారు. పిండిపోలు రామయ్యసేవాసంస్థ గౌరవ అధ్యక్షులు అయిన పిండిపోలు. బుజ్జి కన్నయ్యను అభినందించారు. ఒక సేవాసంస్థను నడిపించుచూ, విద్యుత్ శాఖలో పనిచేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎఇ. బుజ్జి కన్నయ్య మాట్లాడారు. తనతండ్రి ఒక స్వాతంత్ర సమరయోధులు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడని, తండ్రికి ఇచ్చిన మాటప్రకారం గత 25 సంవత్సరాలనుండి సేవా కార్యాక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ. హేమచంద్ర బాబు , బొమ్మన పల్లి విద్యుత్ సిబ్బంది దేవ్ సింగ్, నాగుల్ మీర, చరణ్, వసీమ్, యాకూబ్, ప్రవర్ణనకుమార్, లచ్చు, శ్రీనివాస్ చారి , షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అభివృద్ధి సలహాదారుగా రిటైర్డ్ అటవీ అధికారి పసుమర్తి మల్లికార్జునరావు..





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

ADVISORS - Appointment of Sri P. Mallikarjuna Rao, IFS (Retd.), former PCCF (HoFF), as Advisor to Government (Forest Development Activities) for a period of two years – Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLITICAL.A) DEPARTMENT

G.O.RT.No. 708 Dated: 15-04-2025

Read the following:

1. G.O.Ms.No.36, General Administration (Political.A) Deaprtment, dated 17.05.2022.
2. E-file Computer No.2735244 of the E.F.S. & T. Department, dt.08.04.2025.

*****

ORDER:

Government hereby appoints Sri P. Mallikharjuna Rao, IFS (Retired), former Principal Chief Conservator of Forests (HoFF) as Advisor to the Government of Andhra Pradesh (Forest Development Activities), initially for a period of two years, from the date of assumption of charge of the post or till the necessity of the post ceases, whichever is earlier.

2. The pay and allowances shall be fixed under "A" category, as per the provisions of G.O.Ms.No.36, General Administration (Political.A) Department, dated 17.05.2022.

3. The E.F.S. & T. Department, shall take further necessary action accordingly, in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K. VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) -** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్యకలాపాల సలహాదారుడిగా దమ్మపేట పట్టణానికి చెందిన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ ( ప్రిన్సిపల్ చీఫ్ కన్సరేటర్ ఆఫ్ ఫారెస్ట్ ) సలహాదారులుగా నియమిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అటు అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సూచనలు సలహాలు చేసే క్రమంలో ఆయనను నియమించినట్లు సమాచారం. ఈ దిశలోనే సీనియర్ రిటైర్డ్ ఆఫీసర్ అయినటువంటి పసుమర్తి మల్లికార్జున రావు సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించుకోనున్నట్లు తెలిసింది. ఈ పదవీకాలం రెండు సంవత్సరాలు ఉన్నట్లు సమాచారం..

**పట్టణ ఆర్యవైశ్య సంఘం హర్షం**

దమ్మపేట పట్టణానికి చెందిన రిటైర్డ్ అటవీ అధికారి పసుమర్తి మల్లికార్జునరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అటవీ అభివృద్ధి సలహాదారుగా నియమించడం పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా ప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఈ క్రమంలోనే మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య నాయకులు దారా యుగంధర్, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, దారా శేఖర్ (గోదాం ) భవిరిశెట్టి రాంబాబు, దారా శ్రీనివాసరావు (ఫ్యాన్సీ షాప్ ) దారా శివాజీ, తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

# ఎండాకాలం నీటి సరఫరా పై మున్సిపల్ కమిషనర్ సమీక్ష







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఎండాకాలం నేపథ్యంలో నగరంలో తగిన నీటి సరఫరా ఉండేలా తీసు కోవాల్సిన చర్యలపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య , మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరానికి తాగు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగేందుకు అవసరమైన ముందస్తు చర్యలు, జలాశయాల నీటి మట్టం, పంపింగ్ స్టేషన్ల పనితీరు, లీకేజీల నివారణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. కమిషనర్ అది కారులకు పలువురు సూచనలు చేశారు. ముఖ్యంగా నీటి వృథా నివా రణ, నిబంధనల మేరకు రేషన్ చేసిన సరఫరా, అత్యవసర సమయంలో ట్యాంకర్ల ద్వారా నీటి పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

పాలేరు రిజర్వాయర్లో 90 రోజులకు సరిపడా గ్రిడ్ నిలవలు ఉన్నాయి

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:-**

అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవడం కోసం.548 హ్యాండ్ బోర్స్,76 పవర్ బోర్స్,14 ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. మొత్తం నగరపాలక సంస్థ పరిధిలో 21 వాటర్ ట్యాంక్ ల కిగాను ఆరుగురు లైన్ మెన్స్ వారి పైన పర్యవేక్షించడానికి ఏఈలు ను ఉంచి వాటర్ సప్లై అన్ని డివిజన్లో అందేలా కార్యాచరణ చేపట్టి నీటి పంపిణీ చేయడం జరుగుతుంది.

**ప్రజెంట్ వాటర్ సప్లై స్టేటస్ :-**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సప్లై :35 ఎం ఎల్ డి పాలేరు ఎంబి గ్రేట్ సప్లై: 34 ఎంఎల్డి, టోటల్ సప్లై :69 ఎంఎల్డి, టోటల్ డిమాండ్: 69 ఎం ఎల్ డి అలాగే ప్రజల్లో నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవిన్యూ అధికారి, వార్డ్ ఆఫీసర్లతో ఇందిరమ్మ ఇళ్ల ఎల్ వన్ వెరిఫికేషన్ స్టేటస్ గురించి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్షించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో రోడ్ ఆక్రమించి పెట్టినటువంటి వీధి వ్యాపారులకు కి 3000 జరిమానా మున్సిపల్ అధికారులు విధించారు.

# కర్షకుని కష్టం కాజేసిందెవరు?

**- సండ్ర నమ్మకాన్ని సొమ్ము చేసిందెవరు?,-లక్షల నిర్మాణం సేఫ్.. కోట్ల నిర్మాణం ధమాల్**

**-రాజకీయాలకతీతంగా స్పందించాలంటున్న రైతన్నలు**




**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :**

గత ప్రభుత్వ హయాంలో రైతుల అభ్యున్నతే ధ్యేయంగా మాజీ శాసన సభ్యుడు సండ్ర వెంకట వీరయ్య రైతుల సౌకర్యార్థం 2020 సంవత్సరంలో కుర్నవల్లి గ్రామంలో సొసైటీ బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రైస్ మిల్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయడం జరిగింది. సొసైటీ పరిధిలో ఎన్నో అవినీతి అక్రమాలను చవిచూసిన రైతులకు గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైస్ మిల్లు నిర్మాణం పూర్తయితే తమ కష్టాలు తీరుతాయని ఆశపడ్డారు. రైతుల ఆశలకు ఆదిలోనే అడియాశలయ్యాయి. రైతుల సౌకర్యార్థం మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అందించిన అవకాశాన్ని ఆసరాగా చేసుకున్న ప్రాథమిక సహకార సంఘ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి ఏకచత్రాధిపత్యం చేసుకుంటూ ఒంటెద్దు పోకడలతో తన ఇష్టం వచ్చినట్టు దురుసుగా వ్యవహరించి అనేక అవినీతి ఆరోపణలకు ఆధ్యం పోయటమే కాకుండా రైతుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టు నాసిరికం నిర్మాణాలతో రైతుల కష్టాన్ని కాజేసాడని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ ఆరోపణలతో అనేకమార్లు ఉన్నత అధికారులు విచారణ చేసిన తనకున్న ఆర్థిక, అంకబలంతో విచారణ అధికారుల సైతం లోపర్చుకోవటంతో సొసైటీ పరిధిలోని రైతులు అనేకమార్లు ఫిర్యాదు చేసిన అంధునికి అద్దం చూపినట్లు విచారణ సాగేదని రైతుల ఆరోపిస్తున్నారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని, డబ్బుతో వ్యవస్థని తన ఆధీనంలోకి తెచ్చుకోవచ్చేమో గాని ప్రకృతిని కాదని నిరూపిస్తూ రైతులు చేస్తున్న ఆరోపణలకు అగ్నికి వాయువు తోడైనట్లు గాలి దుమారం తో కుప్పకూలిన రైస్ మిల్లుతో రైస్ మిల్ నిర్మాణంలో డొల్లతనాన్ని నిరూపించిందని రైతులు అంటున్నారు. రైస్ మిల్లు నిర్మాణం కోసం 70 లక్షలతో పని ప్రారంభించారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పాలకవర్గం నిర్లక్ష్యం తో నాబార్డ్ నిధులు ద్వారా చేపట్టిన రైస్ మిల్లు సంబంధించిన షెడ్డు నేలమట్టం అయిందని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా ఇదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు కు ముందు భాగంలో సుమారు 27 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డు కు ఏటువంటి డామేజ్ లేకుండా సేఫ్ గా ఉన్న,సుమారు 90 లక్షల హెచ్చించి నిర్మాణం చేపట్టిన రైస్ మిల్ కుప్పకూలిందని రైతులు అంటున్నారు. దీనిపై రాజకీయాలకతీతంగా మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య తో పాటు,అన్ని పక్షాల రాజకీయ నాయకులు నిజాలు నిగ్గు తేలే వరకు రైతుల పక్షాన పోరాడాలని రైతులు కోరుతున్నారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,జిల్లాకు సంబంధించిన రాష్ట్ర మంత్రులు వెంటనే స్పందించి చైర్మన్ మాటల చాటున మూటలకు అలవాటు పడి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై,కాంట్రాక్టర్ పై ఎంక్వయిరీ కమిటీ వేసి విచారించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మధిర గిరిజన బాలికల వసతి గృహమును సందర్శించిన ఐ టీ డి ఏ పి. ఓ బి.రాహుల్




**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర గిరిజన బాలికల వసతి గృహమును మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ సందర్శించారు. హాస్టల్ భవనా లను పరిశీలించి వీటికి మం మ్మత్తులు చేసి పాఠశాల ప్రార ంభం నాటికి పూర్తి చేస్తామని తెలి యజేశారు. అదేవిధంగా పాఠశాల లో విద్యార్థులతో సంభాషించి వారి ప్రగతి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థిని లకు భోజనం వడ్డిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో భోజన వసతిని పరిశీలించి విద్యార్థినులతో సామూహిక భోజనమును చేశారు. భోజనం పట్ల మరి యు హాస్టల్ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. హాస్టల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ సునీతని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటి నుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ఎన్ విజయలక్ష్మి ఈఈ యశ్వంత్. ఏ ఈ ఈ మరియు సత్యవతి ఐ టి డి ఓ పాల్గొన్నారు.

# సిపిఎం అమరజీవి ఎర్ర శ్రీకాంత్ కి రైతులు మిర్చి తోటలో నివాళి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండ లంలో మంగళ గూడెం గ్రామ శాఖ సిపిఎం అమర జీవి ఎర్ర శ్రీకాంత్ కి రైతులు కూలీ మిర్చి తోటలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ రూరల్ మండల కార్యదర్శి మండల కమిటీ తదితరులు శ్రీకాంత్ ఆశలు రైతు శ్రామిక కార్మిక కర్షక ఆయన ఆలోచన ఉండేది ఎందుకంటే ఇవాళ ఖమ్మం టౌన్ లో మిర్చి యార్డు ఉందంటే అది సిపిఎం పార్టీ ఎర్ర శ్రీకాంత్ ఆశయాలు మిర్చి తోటలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి భూక్య నాగేశ్వరరావు, జూన్ బాజీలు ,వడ్డమూడి నాగేశ్వరరావు ,కొప్పుల ఉపేందర్ కొప్పుల రామయ్య శాఖ సభ్యులు సీనియర్ సభ్యులు రైతు కూలింగ్ నాయకురాలు మహిళలు పాల్గొన్నారు. ఎర్ర శ్రీకాంత్ ఆత్మకు శాంతించాలని ఖమ్మం రూరల్ మండల పార్టీ ఆశిస్తున్నారు.

# శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు- సిపిఎం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు, సిపిఎం పార్టీకి తీరని లోటుని జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య అన్నారు. మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవనంలో మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్ర శ్రీకాంత్ సంతాప సభను మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ మరణించడం చాలా బాధాకరమని ఆయన జీవితం పార్టీకి అంకితం చేసి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడనే ఉన్నారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీ కి తీరనిలోటని పార్టీ అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య,దూదిగం బసవయ్య,షేక్ నాగుల మీరా,సుబ్బారెడ్డి,మహేష్, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన లింగాల రవికుమార్-ఎస్సై జి అనిల్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





ఖమ్మంరూరల్ మండలం గుదిమల్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఖమ్మం రూరల్ ఎస్సై జి అనిల్ ఆవిష్కరించారు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బందెల వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లింగాల రవికుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల హక్కుల కోసం అణిచివేతకు గురైన అణగారిన వర్గాల చైతన్యానికి తన జీవితాన్ని ధారపోసారని లింగాల అన్నారు అంబేద్కర్ ఉద్యమ త్యాగాల స్ఫూర్తితో యువత సమాజ చైతన్యానికి కృషి చేయాలని లింగాల పిలుపునిచ్చారు రూరల్ ఎస్సై జి అనిల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజల కోసం అంబేద్కర్ రూపొందించిన చట్టాలు ప్రజలకు రక్షణ కవచాలుగా ఉన్నాయని అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో కల్పించిన వెసులుబాటు ద్వారానే ఏర్పడిందని ఎస్సై అనిల్ అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలతో డప్పు వాయిద్యాలతో నివాళులర్పించారు

## జర్నలిస్టులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### -మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇళ్లస్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, శ్రీ రామోజీ యోగేష్ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి చేతుల మీదగా సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని వారు తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో, రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశి కుమార్, మువ్వా మురళి, మక్కెన నాగేశ్వం రావు, కిలారి కిషోర్,నాళ్ళ శ్రీనివాసరావు,కాకరపర్తి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, సుంకర సీతారాములు, చల్లా శ్రీనివాసరెడ్డి, మువ్వా రామకృష్ణ, రావూరి కృష్ణ ప్రసాద్, తలారి రమేష్, పగిడిపల్లి ప్రభాకర్ రావు,దుబాసి రాజేష్, వేల్పుల పవన్ కళ్యాణ్,రాము,మధు, కంచెపోగు కోటేశ్వరరావు,పల్లబోతు ప్రసాదరావు,వేముల నవీన్,కొంగల విజయ్, పసుపులేటి ఈశ్వర్ రవితేజ, ఆదూరి విజయ్ రాజు, లిక్కి రవీంద్ర, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి,దోర్నాల కృష్ణ,సంతోష్ వివిధ పత్రికలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్లు విడుదల

### – రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు .ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు 12 మంది లబ్దిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూరె ..న తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు.

బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదా రుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియో జకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

## ఔదార్యం చాటుకున్న డీ పీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దేవరపల్లి పట్టాభి

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఎప్రిల్ 15 :**





మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తేళ్లూరి వెంకటి తేల్లూరి గోపాలు తేల్లూరి రవి తేల్లూరి దేవా తేల్లూరి సర్వేశ్వరరావు ఇటీవల కురిసిన వర్షము గాలి దుమ్ముల వల్ల ఇంటిపై రేకులు పూర్తిగా ధ్వంసమై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు దేవరపల్లి నాగ ప్రసాదు తన కుమారులైనటువంటి డీ పీ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత దేవరపల్లి పట్టాభి కి ఇట్టి విషయాన్ని అరుణ నాగప్రసాద్ తెలుపగా వెనువెంటనే ఒక్కొక్కరికి రూ 5000 రూపాయలు చొప్పున అందజేసి తన ఔధర్యాన్ని చాటుకున్నారు అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన దుర్గం ఏడుకొండలు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఉండగా అతనికి కూడా రూ 5000 రూపాయలు చొప్పున వితరణ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు అనంతరం దేవరపల్లి పట్టాభి మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజల క్షేమమే నా క్షేమమని వారి వెంటే నేను ఉంటానని గ్రామ ప్రజలకు ఎటువంటి హాని కలిగిన తప్పకుండా స్పందిస్తానని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఇట్టి విషయం పై గ్రామ ప్రజలు పట్టాభికి వారి తల్లిదండ్రులు అయినటువంటి అరుణ నాగ ప్రసాద్ కు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి అరుణ నాగప్రసాద్ దేవరపల్లి భాస్కరరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ చెరుక హరి మోహన్రావు మద్దినేని సత్యనారాయణ మట్టూరి శ్రీనివాసరావు కట్టా నరసింహారావు దేవరపల్లి వెంకట్రావు లింగాల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే... సన్న బియ్యం పంపిణీ

### -లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన మండల అధికారులు

### -లబ్ధిదారులందరూ సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**





పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళ వారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రాయన్నపేట గ్రామంలో ఆహార భద్రత కార్డు లబ్ధిదారుడు చింతకాయల నారాయణ,ఆంధ్రావాణి దంపతుల ఇంట్లో ఆయన ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్న బియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారులను నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, నిరుపేదల ఇండ్లలో వెలుగు చూడాలనే ఉద్దేశ్యంతో సన్న బియ్యం పథకం ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీఓ ఆర్ రమాదేవి, మధిర సీఐ డి మధు, ఎస్సై మధుబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మోదుగు సుధీర్ బాబు, మధిర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా, మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు వట్టికొండ రామకృష్ణ, అనుమోలు వెంకటేష్, భద్రు నాయక్, ములకారపు రవి, మరీదు శ్రీను, యార్లగడ్డ శ్రీను, తమ్మారపు బ్రహ్మం, మారుపల్లి ప్రేమ్ కుమార్, గిర్ధావర్ మైతిలి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిర్రా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం కోసం రాలే... రైతులకోసం వచ్చా...






**-కేసిఆర్ రైతులను రాజును చేశారు..**
**-రేవంత్ రైతులను మోసం చేశారు**
**-దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్...**
**-లక్షల బస్తాలు ధాన్యం తడిసిన కనికరం లేదు..**
**-రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు...**
**-బస్తాల కాడ రాజకీయం తగదు..**
**-ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం...**
**-ఎకరాకు 20వేలు నష్టపరిహారం ఇవ్వాలి**
**-సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**సత్తుపల్లి ఆర్సి /కల్లూరు ఏప్రిల్15(సూర్య న్యూస్):**
రాజకీయం చేయడానికి రాలేదని రైతుల కోసం వచ్చానని అకాల వర్షంతో తడిచిన, మొలకులు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ శివాలయం వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని పరిశీలించి,అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు. సందర్భంగా సండ్ర మాట్లాడుతూ...తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.బస్తాలు ఇవ్వకపోవడం,ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిలర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే నేడు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి, తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కాళీ గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని, మండలంలో ఒక గ్రామంలో ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వారు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని, విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వము హయాంలో పశ్చిమ బెంగాల్ నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు..రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి, రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు. ధాన్యం బస్తాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్లల్లో మంచి రాజకీయాలు చేస్తున్నారని ఎన్నడూ లేని విధంగా రైతులపై కక్షగా చెబుతున్నారని ఆరోపించారు. కనీసం కలెక్టర్ కానీ, జిల్లా అధికారులు కానీ, మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని, భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి. మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోగోలు లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, ,పెడకంటి రామకృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, సీఎచ్ కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, వాసిన నారాయణరావు, గంగవరపు. శ్రీనివాసరావు, కళ్యాణపు కొండలరావు, నందిగాం ప్రసాద్, రాఘవులు, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, బారిష్టర్, షరాబు వెంకటేశ్వరావు, వీరకృష్ణ, నాగయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు,పుల్లయ్య బంజార, గ్రామ రైతులు, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలి...

**-ఇంఛార్జ్ కలెక్టర్ డా. శ్రీజ.,-ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి**
**-రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి**
**-వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి, -రెవెన్యూ సదస్సులకు కార్యాచరణ చేపట్టాలి**
**-రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి పై అధికారులతో సమీక్ష చేసిన ఇంచార్జ్ కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళ వారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టినట్లు, ఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు లేదా యూనిట్ల ఏర్పాటుకు యువతకు సబ్సిడీతో 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అంది ంచనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 29091, గిరిజ న సంక్షేమ శాఖ ద్వారా 14220, బీసీ కార్పొరేషన్ ద్వారా 41881, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6658 దరఖాస్తులు, మొత్తంగా 91850 దరఖాస్తులు సోమవారం నాటికి అందినట్లు, అన్ని దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై అర్హులై, ప్లాట్లు ఉన్న ఎల్1 జాబి తాను ఎంపిడివో సంతకంతో తీసుకొని, ఆమోదం కొరకు ఇందిరమ్మ కమిటీ ముందు ఉంచాలన్నా రు. ఇందిరమ్మ కమిటీ ఆమోదం తర్వాత మండల ప్రత్యేక అధికారి ఆయా జాబితాను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం కొరకు సమర్పి ంచాలన్నారు. ఇంచార్జ్ మంత్రుల ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటికి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. నియో జకవర్గాల వారిగా కావాల్సిన పనుల విషయమై నివేదిక సమర్పించా లన్నారు. ఇంట్రా, గ్రిడ్ లకు 1 లేదా 2 బఫర్ లు పెట్టాలన్నారు. క్రొత్తగా కాలనీలు, హాబీటేషన్ లు ఏర్పడ్డ చోట పైప్ లైన్ పొడిగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరుల మరమ్మత్తులు, ప్రత్యామ్నాయ వనరులు, వనరులు లేనిచోట మున్నగు వాటికి ఖర్చు విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలు సమర్పించాల న్నారు. అత్యవసర త్రాగునీటి అవసరాల నిమిత్తం కలెక్టర్ వద్ద నిధుల మంజూరికి పనుల గుర్తింపు వెంటనే చేపట్టాలన్నారు.భూ భారతి అమ లుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. భూ భారతి అమలు విషయమై పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. మండల హెడ్ క్వార్టర్స్ లో భూ భారతి చట్ట అమలుపై అవగాహన కార్యక్రమం చేపడతామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల విజయ వంతానికి తహసీల్దార్, ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో లబ్ధిదారుల సమీకరణ, అవగాహన కల్పనకు పటిష్టమైన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల పటిష్ట అమలుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారుల నియామకం..

**-ఉత్తర్వులు జారీచేసిన ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా పటిష్ట పర్యవేక్షణకు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి జెడ్పి సిఇఓ దీక్షా రైనా, పాలేరు కు ఎస్డీసి ఎం. రాజేశ్వరి, మధిర కు జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు, సత్తుపల్లి నియోజక వర్గానికి ఎల్. రాజేంద్ర గౌడ్ లు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. దరఖాస్తుల సర్వే, వందశాతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారన్నారు. పథకాల గ్రౌండింగ్ కు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని, ఒక్క ఫిర్యాదు రాకుండా ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 16 ఏప్రిల్ 2025

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి..

## -మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్

## ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్). –** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రధానోపాధ్యాయుల కార్యచరణ ఉండాలని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠ శాలల్లోని ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. సముదాయ (కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలని పర్యావరణ క్లబ్బులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల వస్త్రాలను కమ్యూనిటీ కోఆర్డినేటర్ (మహిళా సమైక్య సంఘం) సిసి రాయల జ్యోతి ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి టైలర్లకు అందజేశారు. ఏకరూప దుస్తుల టీచింగ్ పై టైలర్లకు సీసీ అవగాహన కల్పించారు. అనంతరం రాజాపురం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ రమేష్ జన్మదినం సందర్భంగా ఎంఈఓ వేడుక నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల భాస్కర్, ప్రధానోపాధ్యాయులు నారాయణ, గంగాధర్, వసుంధర, శ్రీను, కృష్ణ, రామ్ కుమార్, స్వర్ణకుమారి, పుల్లయ్య, సీతారాం, నాగేశ్వరావు, నరేష్, ఎం ఐ ఎస్ వెంకటరమణ, సిఆర్పి నాగమణి తదితరులు ఉన్నారు.

# దేవరకొండ కిరణ్‌కు దళిత రత్న అవార్డు ప్రధానం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన దళిత హక్కుల సంఘం నాయకులు దేవరకొండ కిరణ్ మాదిగ దళిత రత్న అవార్డు ను అందుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్సవ కమిటీ కన్వీనర్ ఇటుకల రాజు చేతుల మీదుగా దళిత రత్న అవార్డును దేవరకొండ కిరణ్ మాదిగ కు ప్రధానం చేసారని కిరణ్ పేర్కొన్నారు. అవార్డు గ్రహీత కిరణ్ మాట్లాడుతూ మాదిగ హక్కుల సంఘం తరఫున తాను చేసిన సేవలను గుర్తించిన ఉత్సవ కమిటీ సలహాదారు జెన్ను కనకరాజు మాదిగ,తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కు ధన్యవాదాలు తెలిపారు. మధ్యతరగతి కుటుంబంలో దేవరకొండ సీతమ్మ ,జానకిరాములు లకు 3వ సంతానంగా పుట్టిన తనను తల్లితండ్రులు పిజీ గ్రాడ్యుయేషన్ వరకు చదివించారని తెలిపారు. మాదిగ దండోరా ఉద్యమాలకు, వామపక్ష భావాలకు ఆకర్షితుడినైన తాను దళితుల అభ్యున్నతకై నిరంతరం పోరాటం చేసానన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు పొందడంతో తన బాధ్యత మరింత పెరిగిందని కిరణ్ మాదిగ తెలిపారు.

# వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి..

## – జిల్లా అధ్యక్షుడు రేగా, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు









**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** ఈనెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాప కుడు కెసిఆర్ పాల్గొనే రజతోత్సవ మహాసభకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలం నుండి బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పార్కల గండి గ్రామ సమీపంలోని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు కొబ్బరి తోటలో మంగళవారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ జన సమీకరణ సమావే శం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు సకల జనుల సమ్మెతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విలువలను దిగజారిచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నాడు తెలంగాణ ఉద్యమాన్ని అపహ స్యం చేసిన వాళ్లే నేడు తెలంగాణ గురించి నీతి వాక్యాలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. భారతీయ రాష్ట్ర సమితి పార్టీ రథసారథి కెసిఆర్ పాలనలో దేశమంతా తెలంగాణ వైపు గర్వంగా చూసేలా పాలన కొనసాగించారని ఇప్పుడు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం జాడే లేదని విమర్శించారు. రానున్నది మరలా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవరు చింతించాల్సిన అవసరం లేదన్నారు. ఈ దిశలోనే ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భారతీయ రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది కెసిఆర్ ప్రభుత్వమేనని నాడు రైతులకు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, దళిత బంధు, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను దేశంలోనే మొట్టమొదటిసారిగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. ఈ క్రమంలోనే ఎన్నో ఏళ్లగా సమస్యగా ఉన్న పోడు భూములకు పట్టాలను ఏర్పాటు చేసి గిరిజనులకు మేలు చేసే దిశలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని అన్నారు. తెలంగాణకు ఆక్సిజన్ లాంటి టిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా నాయకురాలు తోతా నాగమణి, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, వగ్గెల పూజ, భూక్య ప్రసాద్,రావు జోగేశ్వరరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మండల నాయకులు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, జలగం వాసు బాబు, రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, రావుల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీను, రెడ్డి మల్ల నాగయ్య, గంగరాజు, దారా బాబు, అశ్వరావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి,సంకా ప్రసాద్, సోరా వెంకటేష్, మోహన్ రెడ్డి, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, భూపతి రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్‌కు సన్మానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హోంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాల యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హోంగార్డ్స్ యూనిట్ ఆఫీసర్ ఆర్ ఐ శ్రీ ఎం సురేష్, హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, ఖమ్మం జిల్లా హోం గార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు %జు% వేంకటేశ్వర్లు, నీరజ, డి .రమేష్ డి.రవి, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన పల్లా అభిమానులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):–** ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని వర్గాలలో ఉన్న ఆయన అభిమానులు ముఖ్యంగా యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు.అంతకుముందు పల్లా కిరణ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ జన్మ దినం రోజు నాడు నా జన్మ దినం రోజు కావడం అదృష్టంగా భావిస్తున్నామని అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు, తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య కందుల ఉపేందర్ పెద్ద ఎత్తున పల్లా కిరణ్ అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఇచ్చిన హామీలు నెరవేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలనేవి ప్రభుత్వ సంకల్పమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తూ కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం అని నిరూపిస్తున్న ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు అందరికి ఖమ్మం కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ , వారి చిత్ర పటాలకు పాలాభిషేకంచేసి,మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఎన్నోసంవత్సరాలుగా పేరుకుపోయిన ఎస్సీ వర్గీకరణ ధరణి సమస్యలను కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున జీ. ఓ విడుదల చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు ,రైతులకు న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు,ఉచిత బస్సు ప్రయాణం నుండి సాగుతున్న పాలన రిజర్వేషన్ల అమలు వరకు వచ్చామని ఆర్థిక పరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నామని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చి విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం జరిగిందని,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పిస్తున్నామని అన్నారు.రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నామనిపేదవాడి ఆకలి తీర్చడమే కాదనీఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడ జరిగిందని తెలిపారు.పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్లు" పథకాన్ని ప్రారంభించామని, రైతు, పేద భూమికి హక్కు పై భరోసా ఇస్తూ%" "భూ భారతి" కి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇవ్వన్నీ చూసి ఓర్వలేక బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతకడమే కాంగ్రెస్ ప్రభుత్వ నిజమైన ఎజెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏ.ఐ.సి.సి.సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,



టి.పి.సి.సిసభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య , సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్.టి. ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు రషీద్, ముక్రం,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,చామకూరి వెంకటనారాయణ, ముక్తార్ జోహార్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాకేష్, నగర కాంగ్రెస్ నాయకులు గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,వాసిం,జెర్రిపోతుల అంజనీకుమార్,బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జహీర్ భాయ్, శ్రీశైలం, సాదే శంకర్, పాషా, ఆదర్శ నాయుడు, మధు, పర్వత శ్రీనివాస్, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి రమాదేవి, సుకన్య,సమీరా,నసీమా, జిల్లా నలుమూలలనుండి విచ్చేసిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి-శ్రీధర్ రెడ్డి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. గావ్ చలో–బస్తి చలో కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం,రేమిడిచర్ల గ్రామాలలో మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావులు భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎర్రుపాలెం,రేమిడిచర్ల గ్రామాలలో మంగళవారం జరిగిన గావ్ చలో–బస్తి చలో కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వంమే అని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి,సంక్షేమ%% రెండు కళ్ళుగా పనిచేసే నరేంద్రమోడీ నాయకత్వం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో అమలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వసంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపర్చాలని కార్యాలర్తలకు పిలుపు నిచ్చారు.జమలాపురం వద్ద గ్రీన్‌ఫిల్డ్ హైవే ఎగ్జిట్ రోడ్ మార్గాలు ఇంకా అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లోజిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి,ఎస్సీ మోర్చా గరికపాటి పురుషోత్తం, లక్ష్మీరెడ్డి కృష్ణ రెడ్డి,కత్తి రవి,కొమ్మినేని కృష్ణారావు, జంగా నర్సిరెడ్డి.బూత్ అధ్యక్షులు నాయిని ప్రసన్న,గరికపాటి రానప్రతాప్, తదితరనాయకులు పాల్గొన్నారు.

# పలు మసీదులలో వక్ఫ్ పై ప్రత్యేక దువాలు

**ఖమ్మం ఏప్రిల్ 15 :**



వక్ఫ్ సవరణ చట్టం పై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఖమ్మం నగరం లోని పలు మసీదులలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా పిలుపుమేరకు గురువారం ప్రత్యేకంగా దువా ( ప్రార్థన ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం బాధ్యులు , ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ముఫ్తీ జలాలుద్దీన్ , మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ , మహమ్మద్ ఇలియాస్ , మహమ్మద్ రవుఫ్, మౌలానా ఇనాయతులా , మహమ్మద్ సలాం , ఖమర్ , చోటే బాబా , రషీద్ అహ్మద్ , జబ్బార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ, బిసి కులగనన భూభారతి చట్టం అమలు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన

**- రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలకు సంతోషిస్తూ సంబరాల కార్యక్రమం లో రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ, బిసి కులగనన భూభారతి చట్టం అమలు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ భూ భారతి బి సి కులగణన నిర్వ హించి బి సి లకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ లో ఆమో దించడం,ఎస్సీ వర్గీకరణ అమలు ద్వార నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ జారీచేసి తద్వార సుమారు 20 వేల ఉద్యోగ పోస్ట్ ల భర్తీ కి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న నిర్ణయాలకు సంతోషం అని హారిక పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రె వెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేట ి.శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ మంత్రి వర్గానికి ధన్యవా దాలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రముఖులకు, తెలంగాణ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసు లు కాల్చి సంబురాలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొంద య్య,బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల ,వీరభద్రం, మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్,సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో బిజెపి గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం

**మధిర సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం మధిర నియోజకవర్గంలో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కారక్రమానికి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామంలో అమలుతున్న పథకాల గురించి వివరించారు. అనంతరం మధిర సీతారామ చంద్రస్వామి దేవాలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా పిలుపుమేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కాకుండా కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదన్నారు. బీజేపీ పాలనలోనే మధిరలో శాతవాహన రైలును ఆపడం జరిగిందన్నారు అదే విధంగా ఎర్రుపాలెంలో త్వరలోనే శాతవాహన రైలును హాల్టు ఇస్తారని ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అకాల వర్షానికి మొక్కజొన్న పంట పలు రకాల పంటలు దెబ్బతిన్నాయని అదేవిధంగా 25 కోట్లతో మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధికారులు మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి ఎక్కడ నిర్మించాలో స్థలం చూపిస్తే తక్షణమే అండర్ బ్రిడ్జిని మంజూరు చేపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు రావిశెట్టి నాగేశ్వరావు సాంబశివరావు, బాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి గురైన రైతు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



విద్యుత్ షాకు గురైన రైతు అస్వస్థత గురైన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన రామిశెట్టి రాజారావు అనే రైతు తన పొలంలో వరి కోత యంత్రం ద్వారా వరి కోస్తున్న సమయంలో ధాన్యాన్ని సరి చూసుకునే క్రమంలో వరికోత యంత్రం పైకెక్కవడంతో 11 కెవి కరెంటు తీగలకు తలకి తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్ లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

# భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం చూపాలి

**-తహశీల్దార్‌ను కలిసి ఘనంగా సన్మానించిన నాయకులు**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం కు మంచి పేరు తీసుకరావాలని కాంగ్రెస్ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు ను మర్యాపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కొత్త చట్టం పట్ల స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల కు అందుబాటులో ఉంటూ చట్టం ను అమలు చేసి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపూసల సీతారాములు, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజిని, రావెళ్ల కృష్ణారావు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు. యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, దోసపాటి శేఖర్. కటికోల నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, ఐఎన్టీయూసీ నాయకుడు గోపి ఉపేందర్, కొత్తపల్లి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మందలించినందుకు... ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



తల్లిదండ్రులు మందలించారని... చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ యశ్వంత్ (18) అనే ఇంటర్ సెకండ్ హియర్ చదువు పూర్తి చేసిన విద్యార్థి ఇటీవల జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షలు వ్రాశాడు. పరీక్షలు అయినప్పటి నుంచి తల్లిదండ్రుల మాట వినకుండా ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతూ... తల్లిదండ్రలను దిక్కరిస్తున్నాడు... ఈ నేపధ్యంలో మంచి మార్గంలో పయనించాలని వారు మందలించటంతో మంగళవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం సమీపంలో ఓ వెంచర్ ప్రక్కన చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి సమాచారం ఇవ్వటంతో పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని పంచనామా నిర్వహించారు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టార్టం నిర్వహించారు. మృతదేహం పై కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు పది రోజుస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

# అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం ఆధ్వర్యంలో

**-డిజె సౌండ్స్ తో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, -అంబేద్కర్ వాది కాలపంగు బాబురావు**

**-రాజ్యాంగ నిర్మాత మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పరలోకపు గవిని ప్రార్థన మందిరం సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్న ఇంజనీర్ కాలపంగు బాబురావు. అనంతరం అంబేద్కర్ జన్మదిన సందర్భంగా అందరి సమక్షంలో కేక్ కట్ చేసిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ జన సంఘం ఉపాధ్యక్షుడు విజయ్. అనంతరం గ్రామంలో డీజే ఏర్పాటు చేసి వీధులు తిరుగుతూ అంబేద్కర్ గురించి వివరిస్తూ, పాటలు పాడుతూ గ్రామంలో ప్రధాన సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, బిఎస్ఎన్ఎల్ లో పనిచేస్తున్న ఇంజనీర్ అంబేద్కర్ వాది కాలపంగు బాబురావు మాట్లాడుతూ... సమాజంలో సాంఘిక వివక్షతకు విద్య లేకపోవడం కారణమని అన్నారు .ఉన్నత విద్య ద్వారా ఉన్నత మైన శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. అందుకు అంబేద్కర్ జీవితం ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన కృషి మరవలేనిది అని చెప్పారు. విద్యార్థులు యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు. ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించిన వారిలో గ్రామ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, కాలపంగు బాబు, జి.గాలిబు, నాగేశ్వరరావు వెంకన్న, కే బాబు, కృష్ణ, డి నాగరాజు, జి తిరుపతిరావు, గోపి, వేణు, సురేందర్, నరేందర్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బి ఆర్ఎస్ పార్టీ పేగు బంధం

**-బి ఆర్ఎస్ రజితోత్స సభకు భారీగా తరలి రండి**

**-మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్**

వైరాసూర్యమేజర్ న్యూస్ః-



వైరా మనమే సాక్ష్యం. తెలంగాణ ప్రజలకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆశ చూపి ప్రజలను మోసం చేసిందని ఆరు స్కీములు అమల్లో ప్రభుత్వం పూర్తిగాఫలమైందని ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ప్రజలను మరిచిపోయిందని వైరా మాజీ శాసనసభ్యులు మదన్లాల్ పేర్కొన్నారు వైరాలోని శ్రీ నికేతన్ పాఠశాల ప్రాంగణంలో మంగళవా రం ఈనెల 27వ తేదీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించి ముఖ్య నాయకులు కార్యకర్తల సమీక్ష సమావేశం బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండవాళ్ళ కోటేశ్వరరావు బానోతు మదన్లాల్ హాజరయ్యారు గత ఓటమిని పీడకలగా మరిచిపోండని కార్యకర్తలకు సూచించారు ప్రజలు ఆశీర్వాదిలని ప్రజలకు ఆశ చూపి తీర్చకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసింది అని అన్నారు 60 లక్షల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని ఈ సందర్భంగా వారు తెలిపారు భూమ్మీద ఎవరు శాశ్వతం కాదని నీతివంతమైన పరిపాలన అందించే నాయకుడు మన కండగా ఉన్నాడని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు స్వార్థపరులు అవకాశాలను బట్టి పార్టీలు మారిన నిజమైన కార్యకర్తలు నాయకులు పార్టీకి అండగా ఉన్నారని జరిగిపోయిన నష్టం గురించి ఆలోచించవద్దు అని గుడ్డి నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఓటు వేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎన్నో అవమానాలు త్యాగాలు 67 రకాల పోరాటాలు ఫలితంగా ఢిల్లీ పెద్దల మెడలు వంచి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన పిలుపుమేరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంత ఉందన్నారు ప్రస్తుతం జరుగుతున్న పాలన కెసిఆర్ సుపరిపాలన గుర్తు నేటికీ ప్రతి ఇంట్లో చర్చ జరుగుతుందని రక్తం బొట్టు కూడా ఉద్యమ కాలంలో చింది నేల మీద పడకుండా ప్రజా ఉద్యమాన్ని ప్రజాస్వామ్యంగా నడిపిన మహనుభావుడు కేసీఆర్ అని అన్నారు అభివృద్ధి సంక్షేమం మాటల్లో కాకుండా చేతలు చూపించిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు గ్రామ మండల కమిటీ నియామకాలు అదేవిధంగా పార్టీ సభ్యత్వాలు త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని 1960 నుండి తెలంగాణ ఉద్యమం ప్రస్థానం నుండి 2001 మొదలైన కెసిఆర్ నినాదం నీళ్లు నిధులు నియామకాలతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమ ఉద్యమ పోరాటం 2014 రాష్ట్రాన్ని సిద్దించటంతో పదేళ్లు కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని దేశం లోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉండేదని కాంగ్రెస్ ఆరు గ్యారంటీతో అధికారంలోకి వచ్చి పథకాలను నీరుగార్చి అందకుండా మఖ్య పెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు రాష్ట్రంగా ఈ నెల 27వ తేదీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే రజతోత్సవ మహాసభకు ప్రణాళిక బద్ధంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సమీక్ష సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి నాయకులు డాక్టర్ కాప మురళీకృష్ణ కట్టా కృష్ణార్జున రావు ముళ్ళపాటి సీతారాములు మాదినేని సునీత బానోత్ సక్కుబాయి సామినేని శ్రీనివాసరావు అయినాల కనక రత్నం మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని లక్ష్మణ్ పుప్పాల అనంతరామయ్య కొమిరినేని వెంకటేశ్వరరావు బట్ల భద్రయ్య మేదరమెట్ల రాము వల్లభి శీను దొంత బోయిన వెంకటేశ్వర్లు నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులతో అధికారుల గ్రామసభ.. ఇండ్లు కొలిపోయిన బాధితులు..

**-బాధితులకు పరిహారం ప్రకటించని అధికారులు..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 15)డోర్నకల్ -భద్రాచలం రోడ్ రైల్వే రెండో లైన్ ఇండ్లు భూములు కోల్పోయిన నిర్వాసితులతో అధికారులు మంగళవారం కారేపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసి తులకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పరిహారం వివరాలను గ్రామసభలో అధికారులు వివరించారు. రైల్వే లైన్ కోసం విలువైన భూములు ఇండ్లు కోల్పోతున్నామని తమకు బహిరంగ మార్కెట్ అనుగుణంగా పరిహారం పెంచాలని నిర్వాసితులు అధికారులు కోరారు దీంతో అధికారులు రైల్వే క్యాబిన్ బజార్లోని రైల్వే లైన్ కింద పోతున్న ఇళ్లను పరిశీలించారు. ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితుల కు తగు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, తహసీల్దార్ సంపత్ కుమార్, ఆర్ఐ సామినేని నరసింహారావు, రైల్వే ఏఈ శ్రీకాంత్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు తురక నారాయణ, నిర్వాసితులు తొగరు శ్రీను, ముక్క వెంకటేశ్వర్లు, ముళ్ళ ఏకాంబరం, గుండెబోయిన కోటేశ్వరరావు, కొమ్మురి రాజు, ఎస్కే అమీర్ పాషా, ఆగోళ్ల హరి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి





**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు.దీనిలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి మాట్లాడుతూ ప్రతి పిల్లల తల్లిదండ్రులు చదువు గొప్పతనాన్ని, చదువుకుంటే మంచి ఉద్యోగాలలో స్థిరపడవచ్చునని, అది ఒక్క చదువుతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ బడి బాట కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పాఠశాల హెచ్ఎం కాసిం పాషా, టీచర్స్ శ్రావణి, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, రాజ్యలక్ష్మి, ఆర్పి అనిత, వార్డు ప్రజలు మీనా, శ్రీ లక్ష్మి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సంస్థకు చెందిన స్క్రాప్ కొనడం, అమ్మడం చట్టరీత్యా నేరం





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పలు ఐరన్ షాప్‌లను సింగరేణి కార్పొరేట్ యస్ అండ్ పిసి విభాగము అధికారులు తనిఖీలు నిర్వహించారు. సింగరేణి యస్ అండ్ పిసి విభాగము జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం కార్పొరేట్ జూనియర్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణరెడ్డి, జనరల్ షిఫ్ట్ జమేదార్ జి. భాస్కర్ రెడ్డి, షిఫ్ట్ జమేదార్ కె. శివకుమార్, యన్. ఉదయ్ భాస్కర్ రావు, ఇంటెలిజెన్స్ బృందంతో కలిసి లక్ష్మీదేవిపల్లి, లోతువాగులోని జై శ్రీరామ్ ఐరన్ షాప్, జై శ్రీ ఐరన్ షాప్, శ్రీ కనక లక్ష్మి ఐరన్ షాప్ లను తనిఖీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు చెందిన స్క్రాప్ ఏదీ లేదని వారు నిర్ధారించారు. సింగరేణి సంస్థకు చెందిన స్క్రాప్ కొనడం, అమ్మడం నేరమని దానికి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత కిరణ్‌ను సన్మానించిన వెంకటరెడ్డి

### శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** దళిత రత్న అవార్డు అందుకున్న దేవరకొండ కిరణ్ మాదిగ ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి శాలువాతో సత్కరించి పూలమాలవేసిన శుభాకాంక్షలు తెలిపారు.నవోదయ ఏజెన్సీస్ కాంప్లెక్స్ వద్ద జరిగిన సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అవార్డు గ్రహీత కిరణ్ కు అభినందనలు తెలిపారు.దళితుల అభివృద్ధికి పాటుపడుతూ మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.తనను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డికి,అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి నరసింహారావు,వేల్పుల నరసింహారావు, దేవరకొండ రమేష్,సెల్వ రాజు, వెంకటమ్మ, దామోదర్, విజయ్, చందర్, రమేష్, నాగేష్, దెబ్బెందుల సాయి, శివ, ప్రదీప్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాసూరి శంకర్కు నివాళులు అర్పించిన ఐఎన్ టీయుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** పీవీకే 5 ఉద్యోగి, కాంట్రాక్టుకార్మిక హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్రా అధ్యక్షులు రాసూరి శంకర్ రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందారు. మంగళవారం కొత్తగూడెం హనుమాన్ బస్తిలోని వారి స్వగృహానికి వెళ్లి శంకర్ పార్థివ దేహానికి ఐఎన్ టీయుసి నాయకులు పూలమాల తో నివాళులు అర్పించారు. శంకరన్న కుటుంబ ఓదార్చి ప్రగాఢ సానుభూతిని చెలియజేసారు. నివాళులర్పించిన వారిలో ఐఎన్‌టీయుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్, కేజీఎం ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబ్రం,డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, వై శంకర్,అడప క్రిష్ణ, మంద సంజీవ్,జక్కుల సతీష్ తదితరులు ఉన్నారు.

## వాహనాలు నడుపునప్పుడు తప్పక శిరస్త్రాణం ధరింపవలెను

### ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కాలంలోరోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నందున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వాహనాలపై ప్రయాణం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఫోర్ వీలర్ వాహనాలలో ప్రయాణిస్తున్నప్పుడు (కారులో) సీట్ బెల్ట్ తప్పక ధరించాలని తద్వారా ప్రయాణిస్తున్నప్పుడు ఏవైనా విపత్తులు సంభవించినట్లయితే ప్రాణాపాయం జరగకుండా ఉంటుందన్నారు. అలాగే అతివేగంగా కూడా ప్రయాణం చేయవద్దని తెలియజేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ఎంతోమంది చెడు వ్యసనాలతో వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకొని అనారోగ్యాలతో చనిపోతున్నారని అలాగే ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చంద్రరావు అన్నారు. మంగళవారం గానుగపాడు సహకార సంఘం సొసైటీ ద్వారా తుంగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చెవుల చంద్రరావు, సొసైటీ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు క్వింటాలకు రూ 500 లు బోనస్ కూడా ఇస్తుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, పసుపులేటి వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, రైతులు సత్తి నాగేశ్వరరావు, సొసైటీ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, రైతులు, పాల్గొన్నారు.

## శంకర్ నివాళులు అర్పించిన బిఎంఎస్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రా సూరి శంకర్ రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందారు. మంగళవారం శంకర్ పార్థివ దేహానికి ఏబికే ఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ నివాళులర్పించారు. అయన మరణం చాలా విచారకరమని . బిఎంఎస్ తరుపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. నివాళులర్పించిన వారిలో యూనియన్ నాయకులు ఊట్ల గణేష్, అల్లి ప్రకాష్, ఇనపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, రాకేష్ తదితరులు ఉన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన న్యాయవాది ఎమ్మెస్సార్ రవిచంద్ర టు బజాజ్ టూ వీలర్ రూ 50 వేల విలువ కలిగినది దొంగతనం జరిగిందని చుంచుపల్లి పోలీసు వారికి రిపోర్టు ఇవ్వగా అప్పటి ఎస్సై కే సుమన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసారు. దర్యాప్తులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కొరివి మండలము బాలాపురం పంచాయతీ లింగాల తండాకు చెందిన మాలోతు రూపులా వద్ద నుండి రికవరీ చేసిన అనంతరం కోర్టులోఛార్జిషీట్ దాఖలు చేశారు. ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము మా లోతు రూపలా కు 9 నెలల కారాగార శిక్ష విధించారు. అదేవిధంగా కొత్తగూడెం జి ఆర్ బస్తి కి చెందిన ఈడుపుగంటి రవీంద్ర కుమార్ శ్రీశైలం వెళ్లి రాగా ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాను పగలగొట్టి బంగారు గాజులు 24 గ్రాములు 44వేల విలువ గలిగినవి దొంగతనం జరగగా కొత్తగూడెం 3 టౌన్ లో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా బివిఆర్ రఘు ఏఎస్ఐ కేసు నమోదు చేసుకోగా, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్. అబ్బయ్య దర్యాప్తు అనంతరం కొత్తగూడెం కూలి లైన్ కు చెందినందుకు షైక్ ఇర్ఫాన్ఏ చోటు ఇల్లందు స్టేషన్ బస్తీకి చెందిన మహమ్మద్ అజీమ్ ల వద్ద అట్టి బంగారు గాజులు రికవరీ చేసి కోర్టులో దర్యాప్తు అనంతరంఛార్జిషీట్ దాఖలు చేశారు కోర్టులో ఏడుగురు సాక్షుల విచారణ అనంతరం షేక్ ఇర్ఫాన్ కు మూడు సంవత్సరముల కారాగార శిక్ష, మహ్మద్ అజీమ్ కు ఆరు నెలల కారగార శిక్ష, మరో కేసులో కొత్తగూడెం ఏరియా కు చెందిన బండారు లక్ష్మి ఇంటి తాళం వేసుకొని వేములవాడ వెళ్లి తిరిగి రాగా బంగారు కమ్మలు, బుట్టలు ఒక జత,బంగారు ఉంగరం, చిన్న పిల్లల చైను,చిన్న రెండు చిన్న ఉంగరాలు మొత్తం 10 గ్రాములు 20000 విలువ కలిగినవి దొంగతనం జరిగినదని కొత్తగూడెం 3 టౌన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఏఎస్ఐ పి. రామయ్య కేసు నమోదు చేసుకోగా అప్పటి ఎస్సై పి.శ్రీనివాసరావు దర్యాప్తు అనంతరము షేక్ ఇర్ఫాన్ వద్ద అట్టి బంగారం నగలు రికవరీ చేసి దర్యాప్తు అనంతరం కోర్ట్ లో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురి సాక్షుల విచారణ అనంతరం ఇర్ఫాన్ అలియాస్ చోటుకు ఒక సంవత్సరం కారగారి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు,చుంచుపల్లి నుండి ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. బి. రామకృష్ణ, త్రీ టౌన్ నుండి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి శోభన్) లు సహకరించారు.

# న్యాయవాదుల బిల్లు- 2025ని ఉపసంహరించాలి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ విస్తృత ప్రచారం

### కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం సవరించాలని చూస్తే, దేశవ్యాప్త ఆందోళనలు చేపడతాము

### కొత్త బిల్లు ద్వారా న్యాయవాదులపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-న్యాయవాదుల చట్టం సవరణకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు.) విస్తృత ప్రచారం చేస్తుంది. అడ్వకేట్స్ యాక్ట్ కు సవరణ చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదిత బిల్లును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవదుల్లో విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ ప్రతిపాదిత సవరణలతో బార్ కౌన్సిల్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్థకం అవుతుందని, న్యాయవాద వృత్తి మనుగడకు ప్రమాదకరంగా పరుణమిస్తుందని, ప్రస్తుత చట్టాన్నే కొనసాగించాలని, విదేశీ లాయర్లను అనుమతించొద్దని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు. ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ముసాయిదా బిల్లు ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలతో కూడిన ఎనిమిది పేజీల వివరణాత్మక కరపత్రాన్ని ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి విడుదల చేసారు. జిల్లా వ్యాప్తతంగా న్యాయవాదులకు మంగళవారం నాడు కరపత్రాన్ని పంపిణీ చేశారు. కరపత్రంలో కొత్త ముసాయిదా బిల్లులోని లోపాలు, కేంద్ర ప్రభుత్వ ఏకపక్షవైఖరిని వివరించారు. ముసాయిదా బిల్లులో న్యాయవాదుల రక్షణ, సంక్షేమ చర్యలపై ఏమీ లేకపోగా, వృత్తిని ప్రమాదంలో పడేసే ప్రతిపాదనలు ఉన్నాయని తప్పుబట్టారు. ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం సవరించాలని చూస్తే, దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కొత్త బిల్లుపై ఇప్పటికే ఐలు పరిశీలనలు, ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. కేవలం న్యాయవిద్య చదువుకున్న వారు మాత్రమే న్యాయవాద వృత్తిలోకి అనుమతించాలని, న్యాయవాదులు మాత్రమే బార్ కౌన్సిళ్లకు ప్రాతినిధ్యం వహించాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయా రాష్ట్రాల బార్ కౌన్సిళ్లలోగానీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలోకి గాని కేంద్ర ప్రభుత్వం ముగ్గురు న్యాయవాదేతర వ్యక్తులను నియమించాలని చూడటం అప్రజాస్వామ్య విధానమని విమర్శించారు. కొత్త సవరణ చట్టం న్యాయవాదుల ఉనికిని దెబ్బతీసేవిధంగా ఉందని గుర్తు చేశారు. కొత్త ప్రతిపాదిత ముసాయిదాలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పేరే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బార్ కౌన్సిళ్ల ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతిలో జరుగుతున్నాయని గుర్తు చేశారు. కేసులను ఎదుర్కొంటున్న న్యాయవాదులు ఆయా సందర్భాల్లో అనర్హతకు గురయ్యే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. లౌకిక, ప్రజాస్వామ్య, స్వతంత్ర భారతదేశంలో న్యాయవాదులతో సంప్రదించకుండా కొత్త చట్టం తేకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని, న్యాయవాదులను కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతామని స్పష్టం చేశారు. ప్రజలు, న్యాయవాదుల తరపున ఉద్యమాలు, పోరాటాలు చేయకుండా అడ్డుకోవడానికే కొత్త చట్టం ద్వారా నియంత్రించాలని కేంద్రం చూస్తున్నదని విమర్శించారు. సామాజిక ఉద్యమాల్లో న్యాయవాదులు పాల్గొనకుండా చూడాలనుకోవడం అవివేకమని చెప్పారు. బార్ కౌన్సిల్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవడం కేంద్ర ప్రభుత్వ భ్రమ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కొత్త సవరణ చట్టం ప్రతిపాదనల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలేవీ లేవని గుర్తు చేశారు. ఇప్పటివరకు కౌన్సిళ్లు స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయని, కొత్త సవరణ ముసాయిదా ఆ స్వతంత్రతను దెబ్బతీసేలా, వాటి స్వయం ప్రతిపత్తికే ప్రమాదం తెచ్చేలా ఉందని చెప్పారు. న్యాయవాదులు కాని వ్యక్తులను భారత బార్ కౌన్సిల్లో నియమించాలని చూస్తున్నదనీ, ఇది న్యాయవాదులను అవమానించడ మేగాక, కోర్టు అధికారాలను కించపరచడమే అవుతుందని చెప్పారు. ఆందోళన, నిరసనలు, ఉద్యమాలు చేయకుండా న్యాయవాదులను అణిచివేసే ప్రక్రియే కొత్త ముసాయిదా చట్టమని చెప్పారు. కొత్త బిల్లు ద్వారా న్యాయవాదులపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. గాంధేయ మార్గంలో ఆందోళన చేసినా వృత్తి నుంచి బయటకు పంపే ప్రయత్నం కేంద్రం చేస్తున్నదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతించరాదనీ, వారిపై నియంత్రణ చేయడం సాధ్యం కాదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతిస్తే భారత న్యాయవ్యవస్థను అవమానించడమే అవుతుందని చెప్పారు. న్యాయవాదులపై దాడుల నివారణకు ఎలాంటి ప్రతిపాదనలు కొత్త ముసాయిదాలో లేవని అభి ప్రాయ పడ్డారు. న్యాయవాదుల (సవరణ) బిల్లు-2025ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కరపత్రాన్ని ఐలు నాయకులు ఎం.వి. ప్రసాదరావు, రమేష్ కుమార్ మక్కడ్, జె. శివరాం ప్రసాద్, కె.పుల్లయ్య, పి.కిషన్ రావు, పాయం రవివర్మ, బండారు అరుణ్, రావిలాల రామారావు, అరికాల రవి కుమార్, మెదరమెట్ల శ్రీనివాస రావు, యు.గౌతమ్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం






### 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి

### గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని

### గని జీవితకాలం 38 ఏళ్ళు

### సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ తేదీ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

### తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని క లిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

### నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది. ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ -10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు .ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

# శంకర్ మరణం కాంట్రాక్టు కార్మికులకు తీరని లోటు -టీయూసిఐ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్)-** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు రాసూరు శంకర్సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై రాసూరు శంకర్ మరణించడం పట్ల ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టి యూ సి ఐ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. మంగళవారం రాసూరి శంకర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీ ఎస్ సి డబ్ల్యూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ షావలి మాట్లాడుతూ శంకర్ చివరిదాకా కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల కోసం వారి హక్కుల కోసం ఎంతగానో శ్రమించాడన్నారు. సింగరేణిలో ఉన్న అన్ని సంఘాలను ఒక్క తాటిపైకి తెచ్చి చైర్మన్ దగ్గరికి తీసుకువెళ్లి సమస్యలు వివరించి పరిష్కరించాలని ప్రయత్నాలు చేసినట్లు వివరించారు. రాసూరి శంకర్ మరణం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీరని లోటన్నారు. శంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలని అన్నారు. సంతాపం తెలియజేసిన వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం చంద్రశేఖర్. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాలరావు తదితరులు ఉన్నారు.

# రాసురి శంకర్ మరణం కాంట్రాక్టు కార్మికులకు తీరని లోటు

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి మధు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-**దసింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఐక్య ఉద్యమాలకు సిఐటియు చేస్తున్న ఐక్య కార్యాచరణ కార్యక్రమాలలో రాసూరి శంకర్ పాత్ర చెప్పుకోదగినదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బి మధు రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు. శంకర్ అకాల మరణం పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రాసూరి శంకర్ భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హనుమాన్ బస్తిలోని శంకర్ నివాసం నుండి అంతిమ యాత్ర లో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో బి మధు తో పాటు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ పాల్గొన్నారు.

# జూలూరుపాడులో రెండు ట్రాక్టర్‌లు పట్టివేత

### ట్రాక్టర్‌ల యజమాని,ఇద్దరు డ్రైవర్ లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపం ప్రభుత్వ రెవెన్యూ పరిధిలోని భూమిలో అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్న రెండు ట్రాక్టర్లను జూలూరుపాడు పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై బాధావత్ రవి వివరాలను వెల్లడించారు.అనిల్ అనే వ్యక్తికి చెందిన రెండు ట్రాక్టర్లు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తూలకాలు జరుపుతున్నారని సమాచారంతో పోలీస్ సిబ్బంది వెళ్లి మార్కెట్ యార్డ్ సమీపంలో అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ల యజమాని అనిల్, డ్రైవర్లు ప్రవీణ్,అశోక్ లను అదుపులోకి తీసుకుంన్నామని ఎస్సై రవి పేర్కొన్నారు.

# నెలకొరిగిన ఉద్యమాల ముద్దుబిడ్డ



### దివికేగిన కాంట్రాక్టు కార్మికుల స్వప్నం

### చరగని, తరగని ముద్ర వేసుకున్న రాసూరి శంకర్

### నివాళ్లు అర్పించిన ప్రజాసంఘాల నాయకలు

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) :** అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తగూడెంలో తన సొంత ప్రాంతం అయిన హనుమాన్ బస్తిలో ఒక ఫంక్షన్ హాల్ లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఆ కార్యక్రమానికి ఉదయం హాజరయ్యారు. దళిత వర్గాల కోసం పోరాడిన అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను నేమరు వేస్తూ అందరికి మిఠాయి పంచుతూ అందరితో ఆహ్లాదంగా గడిపి సుమారు సాయంత్రం 3:00 గంటల ప్రాంతంలో తన సోదరుడి ఇంట్లో విందు చేసి తన ఇంటికి ప్రయాణం అయ్యారు రాసూరి శంకర్. ధన్ బాధ్ ప్రాంతంలో సాయంత్రం వేళ రోడ్డు దాటుతున్న క్రమంలో కొత్తగూడెం నుండి విజయవాడ వైపుగా వెళ్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ద్విచక్ర వాహనం వేగంగా ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన కొత్తగూడెం సింగరేణి ప్రధాన హిస్పిటల్ కి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తూ ఉండగా పరిస్థితి విషమించడంతో ఖమ్మం లోని ప్రైవేట్ హిస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంటనే కుటుంబ సభ్యులు కొత్తగూడెం 2వ పట్టణ పోలీసులకు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాసురి శంకర్ కొత్తగూడెం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఎనలేను సేవలు అందించారని, యూనియన్ లో క్రియాశీలక పాత్ర పోషించరాని సింగరేణి కార్మికులు కొనియాడారు. టిజిబికెఎస్ యూనియన్ లో రాసురి శంకర్ తనకంటూ చరగని ముద్ర వేసుకున్నారని, అందరితో కలివిడిగా ఉంటూ, కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసారని యూనియన్ నాయకులు తెలిపారు. తన



భౌతికయాన్ని చూడడానికి వందల్లో రెగ్యులర్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు హాజరయ్యారు. అంతే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు సంగంలో కీలక వ్యక్తిగా ఉంటూ అహర్నిశలు శ్రమించేవాడని కుల సంఘం నాయకులు తెలిపారు. ఆయన అంతిమ యాత్రకు పలువురు రాజకీయ, సింగరేణి, కుల సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు జోహార్ శంకరన్న అంటూ నినాదాలు చేస్తూ ఊరేంగింపు చేసారు.

# రాసూరి శంకర్ మృతికి సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలి

### రూ 2 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి

### సింగరేణి ప్రధాన హాస్పిటల్లో మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలి

### మాదిగ జేపీసీ వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి



**కొత్తగూడెం,టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** రాసూరి శంకర్ మృతికి సింగరేణి యాజమాన్యమే కారణమని మాదిగ జేపీసీ వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి అన్నారు. మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ లోని ప్రకృతి ఆశ్రమంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూరి మాట్లాడారు . కార్మికుల శ్రమతో వేల కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జిస్తున్న సింగరేణి సంస్థ కార్మికు ప్రాణాలు కాపాడడంలో విఫలమవుతుందని ఆరోపించారు. పేరుకే ప్రధాన హాస్పిటల్ తప్ప సింగరేణి ఆసుపత్రిలో ఎలాంటి సదుపాయాలు లేవని విమర్శించారు. దళిత ముద్దుబిడ్డ రావూరి శంకర్ యాక్సిడెంట్ లో గాయపడితే సింగరేణి ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక కన్నుమూశారని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం బాధ్యత వహించాలని రాసూరి శంకర్ కుటుంబానికి రూ 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని సింగరేణి సంబంధించి రోజుకి వందల కోట్లలో టర్నోవర్ అవుతున్నదని, సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు లేక హైదరాబాద్ కు రిఫర్ చేస్తున్నారని విమర్శించారు. దీంతో సింగరేణిలో పనిచేసే కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాసూరి శంకర్ మృతికి సంతాపం తెలిపారు. సింగరేణి ఆసుపత్రిలో రిస్క్ కేసులను వైద్యం చేయలేక హైదరాబాద్ రిఫర్ చేస్తున్నారని తీసుకుపోయే దారి మధ్యలో చనిపోయారన్నారు. సింగరేణి కార్మికులు వేళ్ళల్లో ఉండటం వల్ల వాళ్లకి ఎలాంటి న్యాయం చేయలేక పోతున్నారని విమర్శించారు. తక్షణమే సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయ అవకాశాలు కల్పించాలని రసూరి శంకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూడపాక శివ, మహేష్, సురేష్, రమేష్, గణేష్, రాము, నాగేందర్, సత్తి, శ్రీను, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు